APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం



సంపుటి : 1 సంచిక : 4 ఒంగోలు శనివారం 6-9-2025 ఎడిటర్ : కుమార్ పబ్లిషర్ : నరాల మురళీ పేజీలు : 4 వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## భారత సైన్యానికి అణు యుద్ధనౌకలు

### లేజర్, ఏఐ వెపన్- 15 ఏళ్ల రోడ్ మ్యాప్ ఇదే!



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** 15 ఏళ్ల వ్యవధిలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేలా రోడ్‌మ్యాప్- అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, ఎలక్ట్రోమాగ్నెట్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టమ్ సహా పలు ఆయుధాలు సమకూర్చుకోవాలని నిర్ణయం ఆపరేషన్ సిందూర్ తర్వాత త్రివిధ దళాలకు అధునాతన ఆయుద్ధ సంపత్తిని

## చైనాతో ఆ వివాదం- భారత్‌కు అతిపెద్ద సవాల్



### సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్

**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** చైనాతో ఎదుర్కొంటున్న సరిహద్దు సమస్య భారత్‌కు అతిపెద్ద సవాలుగా, పాకిస్థాన్ ప్రాక్సీ యుద్ధాన్ని రెండో సవాలుగా అభివర్ణించారు సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్. ప్రాంతీయ అస్థిరత, సైబర్ యుద్ధం వంటి నూతన సవాళ్లను కూడా ఆయన గుర్తించారు. ఉత్తర్?ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.

**సవాళ్లు క్షణికమైనవి కావ్! :** చైనాతో పరిష్కారం కాని సరిహద్దు



### పెట్టుబడుల సాధనకు

## సహకారమివ్వండి

### ప్రధాని మోదీని కోరిన మంత్రి లోకేశ్

**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోదీతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో లోకేశ్ చర్చించారు. సుమారు 45 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని కోరారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలానే రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు సహకారం అందించాలని

### యూట్యూబ్ వీడియోలు చూసి

## క్షణాల్లో చోరీలు

### పట్టుకున్న గుంటూరు పోలీసులు

### కారు అద్దాలు పగులకొట్టి వరుస దొంగతనాలు

### వివరాలు వెల్లడించిన గుంటూరు జిల్లా ఎస్పీ



**గుంటూరు, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

గుంటూరు జిల్లాలో వరుసగా చోరీలు చేస్తున్న వ్యక్తిని పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. నల్లపాడు పోలీసులు దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడిపై ఇప్పటికే రౌడీషీట్ ఉంది. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. యూట్యూబ్ వీడియోలు చూసి చోరీలపై పట్టు: నిందితుడు జంగం బాజీ పల్నాడు జిల్లా నాదెండ్ల మండలానికి చెందిన వ్యక్తి. గతంలో

### భారత్, రష్యాకు

## దూరమయ్యాం

### అవి చీకటి చైనా చేతిలో పడ్డాయ్: ట్రంప్

### పుతిన్, జిన్‌పింగ్, మోదీ ఫొటోను పోస్టు చేసిన ట్రంప్




**వాషింగ్టన్ :** భారత్, రష్యాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి దూరమయ్యామంటూ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. భారత్‌తోపాటు రష్యాకు కూడా దూరమైనట్లు తెలిపారు. ఆ దేశాలు చీకటి చైనా చేతిలో పడ్డట్లు కనిపిస్తోందని తెలిపారు. ఈ మేరకు పుతిన్, జిన్‌పింగ్, మోదీ ఫొటోను పోస్టు చేశారు.

**సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా!**

షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్, వ్యంగ్యంగా పోస్ట్ పెట్టారు. "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా" అంటూ సెటైరికల్?గా పోస్ట్ చేశారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా,

# ఫేక్‌లపై ఉక్కుపాదం



### తప్పుడు ప్రచారాలపై ఉదాసీనత వద్దు.. సోషల్ మీడియా కట్టడికి చట్టం

### విధివిధానాల కోసం ఉపసంఘం.. తప్పుడు విమర్శలు చేస్తే కఠినచర్యలు

### కూటమి నేతలను ఎవరు విమర్శించినా కలిసికట్టుగా స్పందించండి

### క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

*'ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యం ఉండాలి. ప్రభుత్వంపై కానీ.. పాలకులపై కానీ విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి. అలాకాకుండా ప్రభుత్వంపై ద్వేషంతో విమర్శలు చేస్తే వాటిని ఎట్టి పరిసితుల్లోను ఉపేక్షించకూడదు. అలా తప్పుడు ప్రచారాలు.. తప్పుడు పోస్టులు పెట్టే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలి.' - ముఖ్యమంత్రి చంద్రబాబు*

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు.. పోస్టుల నివారణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. చట్టం విధివిధానాల రూపకల్పనకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తూ క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత ఉపసంఘంలో సభ్యులుగా ఉంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వంపైన, కూటమి నేతలపైన సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కొత్త చట్టం రూపకల్పనపై ఉపసంఘం దృష్టి సారిస్తుందని సీఎం పేర్కొన్నారు. భావప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శ్రుతి మించకూడదన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరిచేవారికి ఆధార్ అకౌంటబిలిటీ

## మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు జరగవా?

### ప్రభుత్వం ప్రయత్నాలకు అడ్డంకులు... ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించేలా కనిపించడం లేదు



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఏపీలో మూడు నెలలు ముందుగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించేలా కనిపించడం లేదని అంటున్నారు. మార్చిలో గడువు ముగియనున్న మున్సిపాలిటీలకు జనవరిలోనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషన్ కు ఇప్పటికే లేఖ రాసింది. దానిపై స్పందించిన ఎన్నికల సంఘం జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లకు కూడా దిశానిర్దేశం చేసింది. ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టాలని షెడ్యూల్ ప్రకటించింది. వార్డుల విభజన, ఓటర్ల జాబితా తయారీ, రిజర్వేషన్లు, ఎన్నికల అధికారుల నియామకం ఇలా ఎప్పుడు ఏం చేయాలో

### ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని భూభారతితో

## తొలగించే ప్రయత్నం చేశాం



**హైదరాబాద్, ప్రజలకు చేరువ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పోరాటాలు భూమి చుట్టూ తిరిగాయని, కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావినారాయణరెడ్డి లాంటి మహానుభావులు భూమి కోసమే పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భూమికి, తెలంగాణ ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో రెవెన్యూశాఖ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారన్న సీఎం ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్‌శాఖ కార్మికుల పాత్ర కూడా మరువలేనిదని గుర్తుచేశారు. హైదరాబాద్?లోని హైటెక్స్?లో గ్రామ పాలన అధికారులకు నియామక

### కుటుంబ వివాదానికి

## కార్పొరేట్ ముసుగు

### అనవసరంగా వివాదంలోకి లాగుతున్నారు



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంలోని వివాదాలకు మాజీ సీఎం జగన్, భారతిరెడ్డిలు కార్పొరేట్ ముసుగు వేస్తున్నారని చెన్నై జాతీయ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ)కి సరస్వతి పవర్ లిమిటెడ్ నివేదించింది. జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీల వాటాలను వైఎస్ విజయమ్మ, చాగరి జనార్దన్‌రెడ్డిల పేరుతో బదలాయింపు చట్టబద్ధంగా జరిగినా, వారి కుటుంబ వివాదాల్లోకి కంపెనీని లాగుతున్నారని, దీనివల్ల కంపెనీకి నష్టం వాటిల్లుతుందని పేర్కొంది. విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేరుతో వాటాలను బదలాయిస్తూ సరస్వతి పవర్ బోర్డు తీర్మానాన్ని, దీని ప్రకారం రిజిస్టర్‌లో సభ్యుల పేర్లను మార్చడాన్ని సవాలు చేస్తూ జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీలు హైదరాబాద్ ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ దాఖలు చేయగా వాటాల బదలాయింపును రద్దు చేస్తూ, జగన్ తదితరుల పేర్లను పునరుద్ధరించాలంటూ జులై 29న తీర్పు వెలువరించిన విషయం

(మొదటి పేజీ తరువాయి)

## భారత సైన్యానికి అణు యుద్ధనౌకలు

అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 15 ఏళ్ల వ్యవధిలో కొనుగోలు చేయాల్సిన ఆయుధాలు, యుద్ధ విమానాలు, వివిధ వ్యవస్థలకు సంబంధించి అతిపెద్ద సమీకరణ ప్రణాళికను రక్షణశాఖ ఆవిష్కరించింది. ఇందులో అణుశక్తి యుద్ధ నౌకలు, తదుపరి తరం యుద్ధ ట్యాంకులు, హైపర్‌సోనిక్ క్షిపణులు, స్టీల్త్ బాంబర్ డ్రోన్‌లు, ఏఐ ఆధారిత ఆయుధాలు కూడా ఉన్నాయి.ఇందుకోసం వేల కోట్లను వెచ్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది.

**రోడ్ మ్యాప్ :** రక్షణ శాఖ దాదాపు 15 ఏళ్ల వ్యవధిలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేలా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసింది. ఇందుకోసం భారీ మొత్తంలో వెచ్చించేందుకు సిద్ధమైంది. కనీసం 500కు తగ్గకుండా హైపర్‌సోనిక్ క్షిపణులను బలగాలను ఇవ్వాలని నిర్ణయించింది. ఈ విజన్ డాక్యుమెంట్ ప్రకారం పాత టీ-72 యుద్ధట్యాంక్‌లను 1800 అత్యాధునిక ఫ్యూచర్ ట్యాంక్‌లతో భర్తీ చేయనుంది. మరో 400 తేలికపాటి ట్యాంక్‌లను దళాలకు అందించనుంది. ట్యాంక్‌పై నుంచి ప్రయోగించే 50వేల యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్స్, 6లక్షల శతఘ్ని గుండ్లు, మానవ రహిత విమానాలను సమకూర్చుకోనుంది. వీటితోపాటు 700 రోబోటిక్ కౌంటర్ %×జుణ% సిస్టమ్‌లను రంగంలోని దించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నౌకాదళం కోసం సరికొత్త ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్, 10 అత్యాధునిక ఫ్రిగెట్‌లు, 7 అడ్వాన్స్‌డ్ కార్వెట్టీలు, 4 ల్యాండ్ డాక్ ప్లాట్‌ఫారమ్స్, హెలికాప్టర్లు కొనుగోలు చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, ఎలక్ట్రోమాగ్నెట్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టమ్‌ను సేకరించేందుకు పచ్చజెండా ఊపింది.

**వాయుసేన కోసం :** వాయుసేన కోసం 75 హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్స్, 150 స్టెల్త్ బాంబర్ డ్రోన్లు, 100 రిమోట్ సాయంతో పనిచేసే విమానాలు, గైడెడ్ ఆయుధాలు, 20 స్ట్రాటోస్పియరిక్ ఎయిర్ షిప్‌లను సమకూర్చనుంది. 21 శతాబ్దంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా సైన్యాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొంది. ఈ దిశలో యాంటీ స్వార్మ్ డ్రోన్ వ్యవస్థలు, లేజర్ ఆయుధాలు, మానవ రహిత విమానాల కోసం గగనతలం నుంచి భూతలంపైకి సంధించే క్షిపణులు, అత్యాధునిక టార్గెటింగ్ పాడ్స్ వంటివి కూడా కేంద్రం నిర్దేశించుకున్న జాబితాలో ఉన్నాయి. ఇదే సమయంలో ఆయుధాలను పెద్దఎత్తున అభివృద్ధి చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీని వాడతామని రక్షణ శాఖ పేర్కొంది. రోబోటిక్స్, కృత్రిమ మేధ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుద్ధ భూములను మార్చేస్తున్నాయని అభిప్రాయపడింది. ఆ మేరకు సన్నద్ధంకావాలని పేర్కొంది. దేశీయ కంపెనీలు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వాలని రక్షణశాఖ కోరింది.

మరిన్ని S 400 కొనుగోళ్లు? : ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను మరికొన్ని సమకూర్చుకోవటంపైనా భారత్ దృష్టి సారించింది. ఇప్పటికే రష్యాతో చర్చలు మొదలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని రష్యా రక్షణశాఖ వర్గాలు ధ్రువీకరించాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400అద్భుతంగా పనిచేసినట్లు వాయుసేన పేర్కొనటంతో మరికొన్ని యూనిట్లు కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**మరిన్ని యూనిట్ల కోసం రష్యాతో చర్చలు :** ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ప్రత్యర్థి క్షిపణులను అడ్డుకోవటమే కాకుండా వాటిని ధ్వంసం చేసే సామర్థ్యం కలిగి ఉంది. ఆపరేషన్ సిందూర్ వేళ ఈ రక్షణ వ్యవస్థ పాకిస్థాన్‌ను కాళ్లబేరానికి వచ్చేలా చేసింది. దాయాదికి మళ్లీ కంటిమీద కునుకులేకుండా చేసే మరో విషయం వెలుగులోకి వచ్చింది. మరిన్ని ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల కొనుగోలు కోసం భారత్ చర్చలు జరుపుతున్నట్లు రష్యా రక్షణ శాఖ వర్గాలు చెప్పినట్లు మాస్కో అధికారిక న్యూస్ టాస్ పేర్కొంది. భారత్ ఇప్పటికే ఎస్-400లను వాడుతోందని మరిన్ని యూనిట్ల కోసం చర్చలు జరుపుతున్నట్లు రష్యా మిలిటరీ టెక్నికల్ కో-ఆపరేషన్ అధిపతి షుగయేవ్ తెలిపారు.

## చైనాతో ఆ వివాదం- భారత్‌కు అతిపెద్ద సవాల్

సమస్య భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు అని జనరల్ అనిల్ చౌహాన్ అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్?తో చేస్తున్న ప్రాక్సీ యుద్ధంతోపాటు వెయ్యి కోతలతో భారతదేశాన్ని రక్తస్రావం చేయాలనే వ్యూహం మరో ప్రధాన సవాలుగా అభివర్ణించారు. అదే సమయంలో ఏదైనా దేశం ముందున్న సవాళ్లు క్షణికమైనవి కావని, అవి వివిధ రూపాల్లో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

**ఎలాంటి యుద్ధాన్ని ఎదుర్కొంటామనేది నాలుగో సవాలు!** దేశ పొరుగు దేశాలన్నీ సామాజిక, రాజకీయ లేదా ఆర్థిక అశాంతిని ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. మరొక సవాలు ఏమిటంటే యుద్ధ ప్రాంతాలు మారాయని, అందులో ఇప్పుడు సైబర్, అంతరిక్షం కూడా ఉన్నాయని ఆయన ఎత్తి చూపారు. ఇటువంటి పరిస్థితి భారత్?పై కూడా ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో మనం ఎలాంటి యుద్ధాన్ని ఎదుర్కొంటామనేది నాలుగో సవాలుగా చెప్పారు. "భవిష్యత్తులో మనం ఎలాంటి యుద్ధాన్ని ఎదుర్కొంటాము అనేది నాలుగో సవాలు. యుద్ధాలు వేగంగా మారుతున్నాయి. భవిష్యత్ యుద్ధాలు భూమి, గాలి, నీటికి మాత్రమే పరిమితం కావు. ఇందులో అంతరిక్షం, సైబర్, విద్యుదయస్కాంత డొమైన్‌లు ఉంటాయి. సర్దుబాట్లు చేసుకోవడం, అటువంటి దృశ్యానికి సిద్ధంగా ఉండటం మనకు ఒక సవాలు అవుతుంది" అని జనల్ అనిల్ చౌహాన్ తెలిపారు.

**దేశ సహనానికి ఎరుపు గీత గీయడం! :** ప్రత్యర్థులు ఇద్దరూ అణ్వాయుధ శక్తులు, మేం వారిపై ఎలాంటి ఆపరేషన్లు చేయాలనుకుంటున్నామో నిర్ణయించుకోవడం ఎల్లప్పుడూ ఒక సవాలుగానే ఉంటుంది అని జనరల్ చౌహాన్ తెలిపారు. అది ఐదో సవాల్ అని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రణాళికలు వేయడం, లక్ష్యాలను ఎంచుకోవడం వంటి పూర్తి కార్యాచరణ స్వేచ్ఛ సాయుధ దళాలకు ఉందని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం ఉగ్రవాద దాడికి ప్రతీకారం తీర్చుకోవడం కాదని స్పష్టం చేశారు. దేశ సహనానికి ఎరుపు గీత గీయడం అని ఆయన అన్నారు.

**ఆపరేషన్ సిందూర్‌లో త్రివిధ దళాలు బలం చూపించాయ్! :** ఆరో సవాలు భవిష్యత్ యుద్ధంపై సాంకేతికతతోపాటు దాని ప్రభావమని చెప్పారు. జాతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో జాతీయ భద్రతా సలహాదారు ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది స్పష్టంగా ఉందని సీడీఎస్ తెలిపారు. సమయం పరంగా దళాల మోహరింపు, తీవ్రతరం కాని రీతిలో దీన్ని ఎలా చేయాలో, తీవ్రతను తగ్గించడానికి, దౌత్యాన్ని ఉపయోగించడం వంటి మార్గదర్శకత్వాన్ని NSA అందించిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్?లో త్రివిధ దళాలు బలం చూపించాయని చెప్పారు. త్రివిధ దళాల మధ్య ఉమ్మడిని నిర్ధరించడానికి గత కొన్ని సంవత్సరాలుగా చేసిన ప్రయత్నాలను ఆయన వివరించారు. "మేం సైన్యం, నౌకాదళం, వైమానిక దళం మధ్య కమ్యూనికేషన్ వ్యవస్థలను సమన్వయం చేయడానికి ప్రయత్నించాం. మా వైమానిక రక్షణ వ్యవస్థలను, డ్రోన్ ఉపకరణాలను ఎదుర్కోవడానికి ప్రయత్నించాం" అని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను సైన్యంలోని వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని కలిగి ఉన్న బహుళ-డొమైన్ ఆపరేషన్?గా జనరల్ చౌహాన్ అభివర్ణించారు. ఉమ్మడి సమీకరణ దానిలో కీలకమైన అంశం అని ఆయన అన్నారు.

## సహకారమివ్వండి

విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక రకాల సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తగిన సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మోదీకి లోకేశ్ వివరించారు. దీనికి ప్రధాని స్పందిస్తూ రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. అలానే యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా మోదీకి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్ 4 నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానిని కలవడం విశేషం. మంత్రి లోకేశ్? ఒకరోజు ఢిల్లీ పర్యటన ముగించుకుని అమరావతి బయల్దేరారు. ఆ పార్టీకి బుద్ధి చెప్పాలి: టీచర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వైఎస్సార్సీపీ చర్యల్ని మంత్రి నారా లోకేశ్ ఖండించారు. ఫేక్ హ్యాండిల్స్ ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్న ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు.

## క్షణాల్లో చోరీలు

ఓ హత్యకేసులో కూడా నిందితుడిగా ఉన్నాడు. ఇటీవల యూట్యూబ్ వీడియోల ద్వారా కారు అద్దాలు ఎలా పగలగొట్టాలో, లోపల ఉన్న వస్తువులను ఎలా దొంగలించాలో నేర్చుకున్నాడు. ఆ వీడియోలు చూసి క్షణాల్లో కార్ల అద్దాలు పగులకొట్టి వస్తువులను చాకచక్యంగా దొంగతనం చేస్తున్నాడు. మొదట్లో ఈ రకమైన చోరీలు ఎవరో ముఠాలు చేసి ఉంటారని పోలీసులు అనుకున్నారు. కానీ వరుసగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతం వరకు చోరీలు జరగడంతో పోలీసులు నిఘాను పెంచారు. సీసీ కెమెరాల ఫుటేజ్, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని గుర్తించారు. మూడు నెలల్లో 10 దొంగతనాలు: గత మూడు నెలల్లో బాజీ మొత్తం 10 చోరీలకు పాల్పడ్డాడు. ప్రతి ఘటనలోనూ ఒకే విధంగా కారు అద్దాలు పగలకొట్టి, ల్యాప్‌టాప్‌లు, నగదు, బంగారం లాంటి విలువైన వస్తువులను అపహరించాడు. ఈ ఘటనలతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

**విలువైన వస్తువులు స్వాధీనం:** బాజీని అరెస్ట్ చేసిన తర్వాత పోలీసులు అతని వద్ద నుంచి ఆరు ల్యాప్‌టాప్‌లు, రెండు లక్షల రూపాయల నగదు, 11 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా అతనిపై 9 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

**ఎస్పీ సతీష్ కుమార్ సూచనలు:** ప్రజలు కార్లలో విలువైన వస్తువులను వదిలి వెళ్లొద్దని ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. కారు అద్దాలను పగులకొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ తరహా నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**జాగ్రత్తలు తీసుకోవాలి:** ప్రజలు తమ వాహనాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్న ప్రదేశాల్లో మాత్రమే నిలిపివేయాలని, ముఖ్యంగా నగదు, ల్యాప్‌టాప్‌లు, బంగారం వంటి విలువైన వస్తువులను వాహనంలో వదిలి వెళ్లకూడదని పోలీసులు సూచించారు. ఈ ఘటనతో నిందితుడు జంగం బాజీ చేసిన నేరాలకు తెరపడింది. అయితే, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం.

## భారత్, రష్యాకు దూరమయ్యాం

భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు.

**తామంతా ఒక్కటే అని సంకేతం! :** ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ, తామంతా ఒకటే అన్నట్లు సంకేతాలిచ్చారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించగా, వారి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు తాజాగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**ట్రంప్- మోదీ అనుబంధం మాయమైంది! :** మరోవైపు, మోదీతో ట్రంప్‌కు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉండేదని ఆ దేశ మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ ఇటీవల తెలిపారు. అయితే ఇప్పుడది మాయమైందన్నారు. అమెరికా అధ్యక్షుడితో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన అవి అన్ని వేళలా సమస్యల నుంచి గట్టెక్కించలేవని చెప్పారు. ఇది ప్రతి ఒక్కరికి పాఠం లాంటిదేనని ఆయన అన్నారు.

**వాస్తవానికి ఇది అసాధ్యం! :** ట్రంప్ అంతర్జాతీయ సంబంధాలను ఆయా నేతలతో తనకున్న వ్యక్తిగత అనుబంధాల కోణంలో చూస్తారని జాన్ బోల్టన్ తెలిపారు. ఒకవేళ ఆయనకు పుతిన్‌తో సత్సంబంధాలు ఉంటే అమెరికా, రష్యాల మధ్య అనుబంధం ఉంటుందని పేర్కొన్నారు. అయితే వాస్తవానికి ఇది అసాధ్యమని వెల్లడించారు. ప్రధాని మోదీతో ట్రంప్‌నకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉండేదని అన్నారు.

**మోదీని రష్యా, చైనాకు చేరువ చేసింది! :** ఇప్పుడది మాయమైందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రతి ఒక్కరికి పాఠం లాంటిదేనని అన్నారు. సత్సంబంధాలు కొన్నిసార్లు సాయపడొచ్చు కానీ, అన్ని వేళలా రక్షించవని అభిప్రాయపడ్డారు. అమెరికా- భారత్ సంబంధాలను వైట్ హౌస్ దశాబ్దాల వెనక్కి నెట్టిందని తెలిపారు. మోదీని రష్యా, చైనాకు చేరువ చేసిందని చెప్పారు. అమెరికా, ట్రంప్‌నకు ప్రత్యామ్నాయంగా బీజింగ్ తనను తాను ప్రదర్శించుకుందని బోల్టన్ అన్నారు.

**సొంత చట్టాలు ఉన్నాయ్?! :** అదే సమయంలో భారత్, చైనాలపై ఒత్తిడి తెచ్చేలా డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారని పుతిన్ ఇటీవల విమర్శించారు. శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలను నడిపే దేశాల నేతలపై వలసవాద కాలంనాటి వ్యూహాలను ప్రయోగించాలని చూడటం తగదని ట్రంప్?కు మందలించారు. భాగస్వాములతో వ్యవహరించాల్సిన తీరు అది కాదని స్పష్టం చేశారు. భారత్, చైనాలు రెండూ జనాభాపరంగా పెద్ద దేశాలని, వాటికి రాజకీయ వ్యవస్థలు, సొంత చట్టాలు ఉన్నాయని అన్నారు. ఇప్పుడు ట్రంప్, రష్యా, భారత్?తో సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఫేక్‌లపై ఉక్కుపాదం

లాంటిది ఉండేలా చట్టం తీసుకురావాలని పలువురు మంత్రులు సూచించారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సామాజికమాధ్యమాల కట్టడికి న్యూజిలాండ్‌లో బలమైన చట్టాలు ఉన్నాయని, సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు కూడా ఇచ్చిందని, వీటన్నింటినీ సమగ్రంగా అధ్యయనం చేయాలని మనోహర్ సూచించారు. తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి దెబ్బ: కుప్పానికి కృష్ణా జలాలు అందిస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు నీళ్లే రావడం లేదంటూ ఫేక్ పోస్టులతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, యూరియాపైనా అలాంటి తప్పుడు ప్రచారాలే చేసి, రైతులను తప్పుదారి పట్టిస్తూ వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోయారని సీఎం అభిప్రాయపడ్డారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి డ్యామేజి జరగకముందే మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాల్సిన అవసరం ఉందని, వారే చొరవ తీసుకుని ఎక్కడైనా సమస్య ఉంటే పరిష్కరించాలని సూచించారు. సుగాలిప్రీతి తల్లి ఆరోపణలపై సీఎం స్పందిస్తూ... సుగాలి ప్రీతి కుటుంబం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తూ.. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా నిలిచినందుకు చివరికి రాజకీయంగా తననే లక్ష్యంగా చేసుకుంటున్నారని, స్వార్థరాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ ఈ రోజే లేఖ పంపాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. డీఆర్సీ సమావేశాల నిర్వహణపై ఇన్‌చార్జి మంత్రులకు, కలెక్టర్లకు మధ్య సమన్వయం ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రం లో ఎక్కడైనా పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకొస్తే, వారిని ప్రోత్సహించాలని, భూసమీకరణ కింద భూములు తీసుకుని, రైతులను పరిశ్రమల్లో భాగస్వాములను చేసే విషయాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఇకపై అనధికార కట్టడాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి శాటిలైట్ ఇమేజ్‌లను తీసుకుని ఎక్కడ అనధికార కట్టడాలు ఉన్నాయో గుర్తించి వెంటనే తొలగించాలని.. అక్రమనిర్మాణాల క్రమబద్ధీకరణపై చర్చ సందర్భంగా సీఎం కోరారు.

కలిసి గట్టిగా తిప్పికొట్టాలి..

కూటమిపై ఎలాంటి విమర్శలు వచ్చినా అందరు కలిసి గట్టిగా తిప్పికొట్టాలని సీఎం సూచించారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందని, కానీ అలా చేయలేకపోయామని సీఎం అభిప్రాయపడ్డారు. సుగాలి ప్రీతి తల్లి పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసినప్పుడు కూడా అందరం స్పందిస్తే బాగుండేదని అన్నారు. 'అందరం కలిసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలి అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. మనందరం ఎన్డీయే భాగస్వాములమనే విషయాన్ని విస్మరించొద్దు.' అని మంత్రివర్గ సహచరులకు చంద్రబాబు సూచించారు.

కార్యకర్తల కోసం ప్రత్యేక గ్రీవెన్స్

మంత్రులతో లోకేశ్ అల్పాహార భేటీ

మంత్రివర్గ సమావేశానికి ముందు మంత్రులతో నారా లోకేశ్ అల్పాహార భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ అంశం చర్చకు వచ్చింది. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పైచిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని, జగన్ ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని మంత్రులు వ్యాఖ్యానించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని పలువురు మంత్రులు సూచించారు. ఇన్‌చార్జి మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేశ్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సమావేశాలు నిర్వహించాలని, కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జి మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. యూరియా విషయంలో రైతుల ముసుగులో వైసీపీ చేసే కుతంత్రాలను దీటుగా తిప్పికొట్టాలన్నారు. కాగా, మంత్రివర్గ సమావేశానికి ముందు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా పలకరించారు. కూటమి తరఫున ఈనెల 10న అనంతపురంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభ నిర్వహణపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. శుక్రవారం ఢిల్లీలో ప్రధానిని కలుస్తున్న నేపథ్యంలో ఆ వివరాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

ఇకపై గిరిజనులకూ పెద్ద సిలిండర్లు.. దీపం-2 కింద అదనపు లబ్ధి

రాష్ట్రంలోని గిరిజనులకు లబ్ధి చేకూర్చేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రస్తుతం 5 కిలోల గ్యాస్ కనెక్షన్లు (చిన్న సిలిండర్లు) ఉన్న కుటుంబాలకు ఇక నుంచి 14.2 కిలోల ఎల్పీజీ కనెక్షన్లు అందించనుంది. 'దీపం-2' పథకం కింద అర్హులైన గిరిజనులందరికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసేందుకు పౌరసరఫరాలశాఖ చేసిన ప్రతిపాదనకు గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. దీంతో 16 జిల్లాల్లోని 23,912 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వంపై ఏడాదికి రూ.5.5 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు జరగవా?

నిర్దేశించింది ఎన్నికల సంఘం. అయితే ప్రభుత్వం రాసిన లేఖలో కులగణన ప్రస్తావించడంతో షెడ్యూల్ లోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా? అన్న అనుమానాలు మొదలయ్యాయి. ఓ జంట నేర్పుతున్న ఆర్థిక పాఠం ఎన్నికల హామీయే కానీ... వాస్తవానికి స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కూటమి ఎన్నికల హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీ ప్రకారం ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. అయితే రాష్ట్రంలో కులగణన చేపట్టకపోవడంతో బీసీ జనాభా లెక్కలు అందుబాటులో లేవు. దీంతో ప్రభుత్వం చెప్పినట్ల రిజర్వేషన్లు అమలు చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటే గడువులోగా కులగణన చేపట్టాల్సివుంది. అయితే మూడు నెలల తక్కువ కాలంలో కుల గణన సాధ్యమేనా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బీసీ కులగణన చేపట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం ముందుగా కమిషన్ ను నియమించాల్సివుంటుంది. సుప్రీంకోర్టు సూచనల ప్రకారం ట్రిపుల్ టెస్ట్ ఫార్మాలిటీ నోటిపై చేయాల్సివుంటుందని అంటున్నారు. తెలంగాణలో కూడా బీసీ కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు సిద్ధమవుతున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయాలి అంటే ముందుగా కమిషన్ నియమించాల్సివుంటుందని చెబుతున్నారు. ఈ కమిషన్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీసీ కుల గణన చేసి బీసీలకు ఏయే నియోజకవర్గంలో ఏ మండలంలో ఏ పంచాయతీలో ఏ మేరకు రిజర్వేషన్లు అమలు చేయాలన్న విషయమై నివేదిక రూపొందించాల్సివుంటుంది. ఇదే సమయంలో మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే నిబంధనను అనుసరించాల్సివుంటుందని అంటున్నారు.

## తొలగించే ప్రయత్నం చేశాం

పత్రాలు అందజేత కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. 5,106 మంది గ్రామ పాలన అధికారులుగా అర్హత సాధించారు.

**వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థనే తొలగించారు :** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా పట్టించుకోలేదని రేవంత్? రెడ్డి ఆక్షేపించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందని విచారం వ్యక్తం చేశారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి అనే పోర్టల్?ను తీసుకొచ్చారని, భూముల వివరాలు ప్రజలకు తెలియకూడదని వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థనే తొలగించారని పేర్కొన్నారు.

**ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం :** సీఎం రేవంత్ రెడ్డి ఎవరిని పలకరించినా ధరణి సమస్యలే : వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థను తొలగించకపోతే గత ప్రభుత్వ పెద్దల దుర్మార్గాలు తెలుస్తాయని భావించారని, వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారని తెలిపారు. ఎన్నికల ముందు ఎవరిని పలకరించినా ధరణి సమస్యలు విన్నవించేవారని, కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని, ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని భూభారతితో తొలగించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడగలేదని ఆయన సమర్థత గుర్తించి ఇచ్చినట్లు సీఎం తెలిపారు.

## కార్పొరేట్ ముసుగు

విదితమే. ఆ తీర్పు చట్టవిరుద్ధమని, దాని అమలును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ చెన్నై ఎన్సీఎల్ఏటీలో సరస్వతి పవర్ లిమిటెడ్ అప్పీలు దాఖలు చేసింది. విజయమ్మకు సంపూర్ణ హక్కులు : 'మొదట సరస్వతి కంపెనీకి జగన్ డైరెక్టర్‌గా ఉండేవారు. వాటాలను తల్లికి గిఫ్ట్‌డీడ్ చేసి, డైరెక్టర్ పదవి నుంచి తప్పుకున్నారు. అంటే, కంపెనీతో సంబంధాలు వదులుకున్నారు. వివాదం తలెత్తకముందు కూడా విజయమ్మ 48.99%తో పెద్ద వాటాదారు. జగన్‌కు 29.88%, భారతిరెడ్డికి 16.30%, క్లాసిక్ రియాల్టీకి 4.83% వాటాలుండేవి. 2021 జులై 26లో జగన్, భారతీరెడ్డిలు గిఫ్ట్‌డీడ్ చేసి ఇచ్చారు. దాంతో విజయమ్మకు సంపూర్ణ హక్కులు లభించాయి. విజయమ్మ, జనార్దన్‌రెడ్డిలు కంపెనీకి లేఖలు రాస్తూ వాటాల బదలాయింపు పత్రాలు కనిపించలేదంటూ నోటరీ లేకుండా అఫిడవిట్‌లు సమర్పించగా, వాటిపై అభ్యంతరం వ్యక్తమైంది. నోటరీతో అఫిడవిట్ దాఖలు చేయడంతో 2024 జులై 2నాటి బోర్డు సమావేశంలో జగన్, భారతిరెడ్డిలు ఇచ్చిన గిఫ్ట్‌డీడ్, క్లాసిక్ రియాల్టీ విక్రయించిన వాటాలను విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేర్లతో బదలాయించడానికి తీర్మానం జరిగింది. జులై 6న వాటాల బదలాయింపు జరగ్గా విజయమ్మకు 99.75%, చాగరి జనార్దన్‌రెడ్డికి 0.25% ఉన్నాయి. ఆ తర్వాత కుటుంబ వివాదం గురించి ఆర్వోసీకి సమాచారం ఇచ్చారు' అని అందులో తెలిపారు.

**జప్తు కంటే ముందే వాటాల బదలాయింపు :** '2019 ఆగస్టు 31న విజయమ్మకు, జగన్‌కు మధ్య ఎంఓయూ కుదిరింది. దీని ప్రకారం జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీ, సండూర్ పవర్ కంపెనీలకు సరస్వతిలో ఉన్న వాటాలను విజయమ్మ పేరుతో బదలాయించేందుకు అంగీకారం కుదిరింది. సరస్వతి వాటాల తక్షణ బదలాయింపునకు అవకాశం ఉంది. ఎందుకంటే సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో నిందితుల జాబితాలో సరస్వతి లేదు. వాటాల బదలాయింపు జరిగిన చాలాకాలం తర్వాత ఈ ఏడాది మార్చి 31న వాటాల జప్తు జరిగింది' అని ఎన్సీఎల్ఏటీ దృష్టికి సరస్వతి పవర్ తీసుకొచ్చింది. 'క్లాసిక్ రియాల్టీకి ఉన్న 71.50 లక్షల వాటాలను విజయమ్మ పేరుతో బదలాయించడాన్ని సవాలు చేయలేదు. 11,37,874 వాటాలను విజయమ్మ రూ.3.07 కోట్లకు కొనుగోలు చేయగా, జగన్ 74.26 లక్షలు, భారతి 40.50 లక్షల వాటాలను గిఫ్ట్‌గా ఇచ్చారు. వాటాల కొనుగోలుపై ఎక్కడా వివాదం లేదు' అని చెప్పింది.

**రద్దు చేస్తే పలు ఇబ్బందులు :** జగన్ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు, రాతపూర్వకంగా సమర్పించిన వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా హైదరాబాద్ ట్రైబ్యునల్ తీర్పు వెలువరించిందని తెలిపింది. వాస్తవాలన్నీ కంపెనీకి అనుకూలంగా ఉన్నాయని, లావాదేవీలను విశ్వసించి చట్టప్రకారం వాటాలను విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేర్లతో బదలాయించి రిజిస్టర్‌లో పేర్లను నమోదు చేసినట్లు తెలిపింది.



## టిడిపిలో చేరిన
# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఉగ్ర**

**సిఎస్ పురం/కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి :** కనిగిరి నియోజకవర్గం సిఎస్ మండలంలోని చింతపూడి నాగులవరం, చెన్నపునాయుని పల్లి గ్రామంలోని కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు. వారికి కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలుగుదేశం కండువాకప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమపథకాలుమెచ్చి వైసీపీ నివీడి టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డిమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ఒక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే సాధ్యమన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడిఆర్ రిపోర్ట్‌ని వైసీపీ వక్రీకరిస్తోంది

**జగన్ లా మేమేమి ప్రజల ఆస్తుల్ని లూటీ చేయలేదు,**

**తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని క్విడ్ ప్రోకో చేయలేదు**

**జగన్ లా మాపై మనీలాండరింగ్, సీబీఐ కేసులు లేవు**

**నాడు వైసీపీ అరాచకాలు ఎదుర్కొని**

**ప్రజల పక్షాన నిలబడినందుకే మాపై అక్రమ కేసులు..**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి...**



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో 96 శాతం మందిపై క్రిమినల్ కేసులు అంటూ జగన్ మీడియాలో కథనాలు హాస్యాస్పదమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.....ఏడిఆర్ రిపోర్ట్ ని వైసిపి వక్రీకరిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో 96 శాతం మందిపై క్రిమినల్ కేసులు అంటూ జగన్ మీడియాలో కథనాలు హాస్యాస్పదం. జగన్ లా మేమేమి ప్రజల ఆస్తుల్ని లూటీ చేయలేదు, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని క్విడ్ ప్రోకోకి పాల్పడలేదు. జగన్ లా మాపై మనీలాండరింగ్, సిబిఐ కేసులు లేవు. మాపై కేసులన్నీ గత వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా, అక్రమంగా నమోదు చేసినవే, నాడు వైసీపీ అరాచకాలు ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడినందుకే అక్రమ కేసులు మోపి టీడీపీ నాయకుల్ని జగన్ జైలుకి పంపారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోఅత్యాచార బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన టీడీపీ ఎస్సీ నాయకులపైనే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి జగన్ వేధించారు, ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉంటుందా?చంద్రబాబు నాయుడు ఏం తప్పు చేశారని అరెస్టు చేసి జైల్లో పెట్టారు? నాడు యువగలం పాదయాత్రలో లోకేష్ పై అడుగడుగునా అక్రమ కేసులు నమోదు చేశారు. నాటి వైసిపి క్యాబినెట్లో మంత్రులు అందరూ నేర చరిత్ర ఉన్నవారే, అందుకే ప్రజలు ఎన్నికల్లో వైసీపీకి పాడెకట్టారు. నేడు కూటమి పాలనలో మంత్రులందరూ ఉన్నత విద్యావంతులు, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## మదర్ తెరిసా వర్ధంతిసందర్భంగా
# దుప్పట్లు పంపిణీ



**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి :** కనిగిరి మున్సిపాలిటీలోని కనకపట్నం వద్ద గల పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతి గృహం నందు లో మదర్ తెరిసా గారి వర్ధంతి కార్యక్రమాన్ని మదర్ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మదర్ తెరిసా తన జీవితకాలమంతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే కాలం చెల్లించారని మదర్ తెరిసా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి సేవలందించారని నిరుపేద విద్యార్థుల కోసం పలు సేవా సంస్థల ద్వారా అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థుల యొక్క జీవితంలో పెను మార్పులు వచ్చే విధంగా సేవలందించారని పారిశుద్ధ కార్మికుల పట్ల అయితేనేమి నిరుపేద కుటుంబ పట్ల అనేక సేవలందించి సేవా మూర్తిగా పేరుగాంచారని తెరిసా గారి సేవలను ప్రపంచంలోని అనేక దేశాలు గుర్తించి తెరిసా గారికి అనేక రకాల అవార్డుల తో గౌరవించారని తెరిసా గారు టీచరుగా, ప్రిన్సిపాల్ గా, వైద్యురాలుగా, సేవా మూర్తిగా ప్రపంచంలోని అనేక దేశాల్లో గుర్తింపు పొందిన మాతృమూర్తి అని కొనియాడారు చదువు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫాదర్ హృదయ రాజ్ మాట్లాడుతూ మదర్ తెరిసా గారి సేవలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా ఎదుటి వారికి సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు సాగాలని వారు కోరినారు తొలుత మదర్ తెరిసా గారి చిత్రపటానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతిగృహం అధ్యాపక బృందం మరియు మదర్ సేవ సమితి సభ్యుల తో కలిసి పూలమాలేసి నివాళులర్పించారు అనంతరం వసతి గృహంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు మదర్ సేవ సమితి సభ్యుల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినారు సదురు ప్రాంగణంలో మొక్కలు నాటినారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు కోరినారు ఈ కార్యక్రమం లో మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎన్ రసూల్ ,పసుపులేటి అరుణోధర్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్ ,కనిగిరి నియోజకవర్గం బీసీ సంఘ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కనిగిరి బీసీ సంఘ అధ్యక్షులు ఏ.ఎం.సి మాజీ డైరెక్టర్ బొట్టు శీను పల్లా మాలకొండయ్య, ఎల్.ఐ.సి చెరుకూరి వెంకటనారాయణ, నవ కుమార్, ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు ,ఆర్టీసీ రిటైర్ ఉద్యోగి షేక్ గౌస్ బాషా, నూర్ భాష సంఘ నాయకులు బాజీ ,ఏ.ఐ.టి.యు.సి నాయకులు షేక్ అబ్దుల్ సమద్ ,మహిళా సంఘ నాయకురాలు షేక్ నాగు రూబీ మరియు పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతి గృహ అధ్యాపక బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన బ్రహ్మయ్య మృతదేహాన్ని సందర్శించిన
# మాజి ఎమ్మెల్యే అన్నా





(కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి )

గిద్దలూరు నియోజకవర్గం కంభం గవర్నమెంట్ హాస్పిటల్ నందు హత్యకు గురైన గాలి బ్రహ్మయ్య మృతదేహాన్ని మార్కాపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి అన్నా రాంబాబు సందర్శించి నివాళి అర్పించారు.వారి కుటుంబనికి ప్రగాఢసానుభూతి తెలిపారు. పార్టీ వారికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దోసులను పోలీసులు వెంటనే పట్టు కోని శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై చర్చించిన
# జనరల్ బాడీ సమావేశసభ్యులు



**(పొదిలి ప్రజలకు చేరువ ప్రతినిధి)**

పొదిలి డిపో జనరల్ బాడీ సమావేశం పొదిలి డిపో అధ్యక్షులు ఎండి బాజీ అధ్యక్షతన డిపో సెక్రటరీ ఓబులేసు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా జోనల్ అధ్యక్షులు వాకా రమేష్ హాజరయ్యారు. ఈ సమావేశములో జోనల్ జాయింట్ సెక్రటరీ బెజవాడ రవి, ప్రకాశం జిల్లా కార్యదర్శి, ఎస్ పోలయ్య, రాష్ట్ర మెయింట్ నేన్స్ కమిటి మెంబర్, పి కొండల రావు, జిల్లా ట్రెజర్ జి.ఓబులయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ శేఖర్ నాయుడు, జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ కే.రామ కృష్ణ, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ డి సిహెచ్ అంజయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.వెంకట్రా రావు ఈయు గౌరవ అధ్యక్షులు నాయకులు నాయకులు, షరీఫ్, జే కాలేబు, దివాకర్, భాషా, రమేష్, రోషన్, వెంకట్రావు, షేక్ జిలానీ, బాబా వలి, మీరా, గ్యారేజి సెక్రటరీ సుబ్బారావు, మహిళా నాయకులు చంద్రకళ, పద్మ, విజయలక్ష్మి, లక్ష్మ, పండరి, దరియాబి, కాంతమ్మ, నాగమల్లే శ్వరి, ఎంఎం నుండి ఎఎస్ రావు, డ్రైవర్, టికే రావు, డ్రైవర్, ఎస్. శ్రీను, డ్రైవర్ లు ఎంప్లయ్ యూనియన్ లో చేరినారు. ఈ సందర్భంగా డిపోలోని సమస్యలతోపాటు డ్రైవర్ కండాక్టర్ ఇతర ఉద్యోగసమస్యలను చర్చిచడం జరిగింది.

# ఆటో-బస్సు ఢీ..

**ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు**



**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

మండలంలోని అప్పలరాజుపురం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కల్లాల వద్ద ఆటో-బస్సు ఢీకొన్న సంఘటనలో డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని కేజే పురానికి చెందిన షేక్ బాజ్జి ఆటో మరమ్మతులు చేయించేందుకు శుక్రవారం ఉదయం సుమారు పది గంటల సమయంలో అప్పలరాజుపురం వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో పాడేరు వైపు వస్తున్న బస్సు మలుపు తిరుగుతుండగా ఒకదానినొకటి ఢీకొన్నాయని స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు అయింది. దీనిపై ఆటో డ్రైవర్ చీరికెడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే విజయరామరాజుపేట వద్ద వంతెన కూలిపోవడంతో బస్సులను సింగిల్ రూట్ వైపు మార్చారని సింగిల్ రూట్ కావడంతో నెమ్మదిగా వెళుతు మలుపు వద్ద బస్సు ఆరని కొట్టానని, డ్రైవర్ హియర్ బర్డ్స్ చెవిలో పెట్టుకుని ఫోను మాట్లాడుతూ వస్తూ బస్సును ఢీకొట్టాడని, డ్రైవింగ్లో సెల్ఫోన్ ఉపయోగించరాదని అడిగినందుకు తనపై చేయి చేసుకున్నాడని బస్సులో ప్రయాణికులు వీడియోలు తీసుకుంటే వాళ్లపై దౌర్జన్యం చేశారని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. బస్సులో ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు మలుపుల వద్ద నెమ్మదిగా వెళుతున్నానని అయినప్పటికీ తనను ఢీకొట్టిందే కాక తనపై చేయి చేసుకున్నాడని డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అంబటి బ్రహ్మయ్య



**సింగరాయకొండ, ప్రజలకు చేరువ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా, తనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నాను. ఈ అవార్డు నా వ్యక్తిగత విజయమే కాకుండా, నా విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం అందరి సహకారం ఫలితమని అంబటి బ్రహ్మయ్య అన్నారు.తన ప్రయాణంలో ప్రోత్సాహం, మార్గనిర్దేశం అందించిన విద్యా శాఖాధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ గుర్తింపు భవిష్యత్తులో మరింత కృషి చేయడానికి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి నన్ను ప్రేరేపిస్తుందని అన్నారు శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం లో జిల్లాకలెక్టర్, దామచర్ల సత్య,సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, డి.ఈ.ఓ.కిరణ్ కుమార్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. డీసీఈబి సెక్రటరీ మర్రిబోయిన శ్రీనివాసులు, మండల విద్యాశాఖాధికారులు కత్తి శ్రీనివాసులు,బడితల హరే రామ్,ఉపాధ్యాయులు అర్రిబోయినరాంబాబు, జాలరత్నం,మాలిరావు,అంబటి ప్రసాద్, పంతగాని వెంకటేశ్వర్లు, సుధాకర్, ముజాఫర్, సుధాకర్ రెడ్డి,పాల్గొని అభినందనలు తెలిపారు.

## నేను రాజకీయ నాయకురాలిని కాదు
# ఉపాధ్యాయురాలినే

**ఉపాధ్యాయురాలిని అని చెప్పుకోవడమే నాకిష్టం**

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాడేరు తెదేపా ఇంచార్జి గిడ్డి ఈశ్వరి**




**పాడేరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఒక ఉపాధ్యాయు రాలిగా తాను ఎంతో గర్వపడుతు న్నానని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ పాడేరులో నిర్వహించిన గురుపూజ దినోత్సవం కార్యక్రమానికి కలెక్టర్ దినేష్ కుమార్ తో పాటు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో ఎవరికీ లేని గౌరవం, మర్యాద కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే లభిస్తుందన్నారు. తాను కూడా ఉపాధ్యాయ వృత్తి నుంచి రావడం అందులో ఉన్న అనుభవాలను తాను స్వయంగా అనుభవించానని చెప్పారు. గురువుగా ఉండే స్థానానికి అమితమైన గౌరవం ఉంటుందని అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం పర్యటనలో గురుపూజోత్సవానికి ప్రాధాన్యత ఇచ్చానని చెప్పారు.ఎవరైనా నాకు అడిగినప్పుడు నేను రాజకీయరాలుని కాదని నేను ఉపాధ్యాయురాలనని మాత్రమే చెబుతానన్నారు. ఉపాధ్యాయురాలని అని చెప్పేందుకు తాను ఎంతో గర్వపడతానన్నారు. గిరిజన బిడ్డగా, మహిళగా అందులో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విద్యా ప్రగతిలో తాను కూడా 18, 19 సంవత్సరాల పాటు సేవనందించాలనే సంతోషం మిగిలింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపంగిదాటు పివిటిజి గ్రామానికి
# రహదారి కల్పించాలంటూ నిరసన



**అల్లూరి జిల్లా, ప్రజలకి చేరువ ప్రతినిధి** అల్లూరి జిల్లా పెదబయలు మండలం కుంతుర్లా పంచాయతీకి చెందిన మారుమూల పివిటిజి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలంటూ గిరిజన్లో నిరసన వ్యక్తం చేశారు. సంపంగిదాటు, గ్రామంలో సుమారుగా 30 కుటుంబాలు కలిగి ఉన్నప్పటికీ ఇప్పటివరకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారూ శుక్రవారం గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబుజి ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన ద్వారా ప్రభుత్వానికి వెంటనే రోడ్డు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సుమారు 25 మంది పిల్లలు ఉన్నారు పాఠశాల భవనం లేదు, అంగన్వాడి భవనం లేదు పిల్లలు చదువుకోవాలంటే పక్క గ్రామానికి 3కిలోమీటర్లు నడుచుకొని వాగు దాటి వెళ్లాలని అన్నారు, నిత్యవసర సరుకులు, రేషన్, ఆసుపత్రికి, సంక్షేమ పథకాలు, పంచాయతీకి పోవాలన్న రహదారి లేక అనేక ఇబ్బందులు పడి పొందలేకపోతున్నారు. అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన ఇప్పటికీ పరిష్కారం చేయలేదు, కేవలం కొలతల వరకే పరిమితం అన్నారు. పీఎం జన్మన్ ద్వారా మంజూర్ అయినటువంటి గృహాలు కట్టుకోవాలన్న రహదారులేక, సిమెంటు, ఇసుక వంటి మెటీరియల్ తెచ్చుకోలేక నిర్మించుకోలేకపోతున్నారునారు.అందుకు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మా సమస్యలను గుర్తించి వెంటనే రోడ్డు సదుపాయం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పీసా కమిటీలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



### డియస్సి టాపర్లను సన్మానించిన
## ఎమ్మెల్యే ఉగ్రనరసింహ రెడ్డి



**కనిగిరి ప్రజలకుచేరువ ప్రతినిధి**

కనిగిరి టీచర్స్ అకాడమీలో శిక్షణ పొంది 2025 మెగా డియస్సిలో టాప్ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయఉద్యోగాలు పొందిన వారిని కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి శుక్రవారం సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడు పట్టుదలతో చదివితే ఉన్నతమైన ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. శిక్షణ ఇచ్చిన టీచర్స్ అకాడమీ యాజమాన్ని ఆయన అభినందించారు.

### చోడవరం సబ్ జైల్
## ఖైదీలు పరార్




**చోడవరం, ప్రజలకి చేరువ ప్రతినిధి :**

చోడవరం సబ్ జైల్ నుండి శుక్రవారం సాయంత్రం సుమారు 4గంటల సమయం లో ఇద్దరు రిమాండ్ ఖైదీలు సినిమాలో చూపిన విధంగా పరారయ్యారు. జెర్రీలో శిక్ష అనుభవిస్తున్న బెజవాడ రాము, నక్క రవికుమార్ అనే ముద్దాయిలు సబ్ జైల్లోని జైల్ వార్డెన్ తలపై సుత్తితో దాడి చేసి జైలు నుండి పారి పోయారు. ఈ ముద్దాయిల్లో బెజవాడ రాము అనే వ్యక్తి చోరీ కేసులో నిందితుడుకాగా నక్కా రవి కుమార్ పంచాయతీ సెక్రటరీ గా పనిచేస్తుండగా పెన్షన్ సొమ్మును మాయం చేసిన కేసులో జైల్ నిందితులుగా శిక్ష అనుభవిస్తున్నారు. తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేసి జైలు వార్డెన్ పై దాడి చేసి తప్పించుకున్నట్లు తెలుస్తోంది.

### గురువులకు
## అధికారుల సన్మానం

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ కుమార్, జిల్లా అధికారులు**



(ఒంగోలు ప్రజలకుచేరువ ప్రతినిధి)

ఒంగోలులో శుక్రవారం గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. కనిగిరి మండలము లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సంజీవి, జడ్.పి.హెచ్. ఎస్ ఉన్నత పాఠశాల చాకిరాల ప్రధానోపాధ్యాయులు టి.పెద్దిరెడ్డి గార్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతనూతల పాడు ఎమ్మెల్యే విజయకుమార్ , జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ , ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్,ఒంగోలు మేయర్ గంగాడా సుజాత, మండల విద్యాశాఖ అధికారులు,ఉప విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సమాజానికి దిశా నిర్దేశం ఉపాధ్యాయులే

### జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ



**ఒంగోలు ప్రజలకి చేరువ ప్రతినిధి :** సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో జిల్లా విద్యాధికారి .ఏ.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి గురుపూజోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా పాల్గొన్న సంతనూతలపాడు శాసనసభ్యులు .బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్ఓ బి.చిన ఓబులేసులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన భావిపౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయునిగా,ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ గతిని మార్చేందుకు విద్యే సరైన ఆయుధమన్నారు. గొప్ప మేధావిగా అంబేద్కర్ ఎదగడంలోనూ, గొప్ప పోరాట యోధునిగా అలెగ్జాండర్ నిలవడంలోనూ వారి గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. తన తండ్రి బి.ఎన్. దానం కూడా లెక్చరర్ గా పనిచేశారని ఆయన చెప్పారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థులకు గురువు మాటే వేదవాక్కు అని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయ వృత్తి నుంచే తాను వచ్చానని, తనలో స్ఫూర్తి నింపేలా ఇప్పటికీ తన చాంబరులో సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో ఉందన్నారు. విద్యార్థులకు మంచి భోజనము, పుస్తకాలు, యూనిఫారంలను ప్రభుత్వం అందిస్తున్నదని, మంచి బోధనపై ఉపాధ్యాయులు కూడా మరింత దృష్టి సారించాలని ఆమె సూచించారు. దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వికాసం వెనుక గురువు ఉంటారని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో రూ.30 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని చెప్పారు. డిఆర్ఓ మాట్లాడుతూ నవోదయ పాఠశాలలో తాను కూడా ఉపాధ్యాయునిగా పనిచేశానని చెప్పారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతి ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందన్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న గురువులను గౌరవించుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన 53 మంది ఉపాధ్యాయులను అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# కొనసాగుతున్న కుక్కల పట్టివేత

**పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించుకోవాలి : కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి**

**పట్టిన కుక్కలను నిజంగా నల్లమలఅడివిలో వదులుతున్నారా? లేదా పట్టణంలోని కొంతమంది మదిలో ఉన్నడౌట్**

**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి :** కనిగిరి పట్టణంలో వీధి కుక్కల పట్టివేత రెండవ రోజూ కొనసాగింది. శుక్రవారం కాశిరెడ్డి నగర్, దేవాంగ నగర్, మంగళమాన్యం, పాతూరు తదితర ప్రాంతాల్లో కుక్కలను పట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు ఖచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ప్రజలు ఫిర్యాదు మేరకు చిన్న పిల్లలు, విద్యార్థులు వీధికుక్కల వలన ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యేక టీమ్ ల ద్వారా కుక్కలను పట్టించి నల్లమల అడవులో వదిలేయనున్నట్లు తెలిపారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవ ఆధ్వర్యంలో పట్టణంలోని కుక్కలను పట్టివేత జరుగుతుంది.

**కుక్కలను అడువులలో వదులుతున్నారా ?**

గత రెండురోజులుగా కనిగిరి టౌన్ లో స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపాలిటీ అధికారులు వీధి కుక్కలను పట్టుకోవడంజరుగుతుంది. స్థానిక మున్సిపాలిటీ అధికారులు పట్టుకున్న కుక్కలను దూరప్రాంతలో ఉన్న నల్లమల ఆడువులలో వదులు తున్నామని చెబుతున్నారు. అయితే మున్సిపాలిటీ




అధికారులు పట్టుకున్న కుక్కలు మళ్ళీ ఆయా ప్రాంతాలలో కనపడుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అసలు అడువులలో వదులుతున్నారా లేదా దగ్గరప్రాంతంలో వదులుతున్నారా అనే అనుమానం మొదలైంది.ఆ అభిప్రాయంతో స్థానిక నివాసంఉండేవారు వాట్సాప్ లో పెట్టడటం టౌన్ లో చర్చనీయంశం అయ్యింది. దానికి సమాధానం దొరకాలంటే కుక్కలు పట్టుకునే టప్పుడు పెట్టే ఫొటోల తోపాటు అడువులలో వదిలేటప్పుడు ఫోటోలు ప్రెస్ కు తెలియజేస్తే ప్రకు తెలియజేస్తే ప్రజలలో ఉన్న అనుమానం తొలిగిపోయే అవకాశం ఉన్నది.

# పండ్లు ఫలహారాలు పంపిణీ చేసిన ముస్లిం పెద్దలు




**కనిగిరి ప్రజలకుచేరువ ప్రతినిధి :** మిలాద్ ఉన్ నబీ మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ అహమద్ ఆధ్వర్యంలో శుక్రవారం బధిరుల పాఠశాల మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు పండ్లు ఫలహారాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు పాల్గొనడం జరిగింది.




### బి.ఆర్.ఆక్స్ ఫర్డ్‌లో అద్భుతంగా జరిగిన
## టీచర్స్ డే సెలబ్రేషన్స్

**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి :**

కనిగిరి పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎంఎస్ రోడ్డు నందు బిఆర్ అక్షఫార్డ్ క్యాంపస్ లో శుక్రవారం టీచర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. వందలాది విద్యార్థుల మధ్య కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను యాజమాన్య సిబ్బంది వారు ఘనంగా సన్మానించి,అందరికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థి జీవితాన్ని సరైన దారిలో పెట్టేది గురువని కొట్టిన తిట్టినా తల్లిదండ్రుల తర్వాత ఆ స్థానం ఒక్క గురువుకి చెందుతుందని అందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.విద్యాసంస్థల డైరెక్టర్ SK.షియాజ్ మాట్లాడుతూ.. ఉత్తమమైన వ్యక్తిని తయారు చేయడమే విద్య పరమార్థమని అది ఒక్క గొప్ప ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,అకడమిక్ డైరెక్టర్ పగడాల రాంబాబు, కాలేజ్ ప్రిన్సిపాల్ బి.ప్రవీణ్,గర్ల్స్ క్యాంపస్ ఇంచార్జి జి.సామ్రాజ్యం మేడం గారు,వైస్ ప్రిన్సిపాల్ రంగా ఐఐటి అండ్ మెడికల్ అకాడమి ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

### వైయస్సార్ వర్ధంతి సందర్భంగా
## రెచ్చగొట్టు ప్రచారం

**కేసు నమోదు.. పొన్నలూరు ఎస్సై**




**పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు పోన్నలూరు ఎస్ఐ తెలిపారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల రెండున వైయస్సార్ వర్ధంతి సందర్భంగా పొన్నలూరు మండలంలోని పై రెడ్డిపాలెం గ్రామంలో కొండేపి నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్ వచ్చు సందర్భంలో పైరెడ్డిపాలెం గ్రామస్తులైన దుద్దుగుంట మల్లికార్జున రెడ్డి, కర్ణ మస్తాన్ రెడ్డి, కదిరి సుధాకర్ రెడ్డి, కదిరి రవి రెడ్డి, కదిరి కృష్ణారెడ్డి, సిరిగిరి రామకృష్ణారెడ్డి, ధార చిన్న రామయ్య అను వారలు ప్లకార్డులు పట్టుకొని జగన్మోహన్ రెడ్డి బొమ్మపై 'రెడ్డి గారి ప్రభుత్వం వస్తే ఒక్కొక్కరికి రఫ్ఫా, రఫ్ఫా' అని, రాజశేఖర్ రెడ్డి బొమ్మపై 'నేడు మీది రేపు మాది అని' రాసుకుని గ్రామములో ప్రజలను రెచ్చగొడుతూ రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించే విధంగా, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ ఉండగా వారి మీద పొన్నలూరు పోలీస్ స్టేషన్లో Cr.No.79/2025 u/s 196(1) బి ఎం ఎస్ గా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్ఆర్‌బి పురం రోడ్డుపై వంతెన నిర్మించాలి



**కురుపాం, ప్రజలకుచేరువ ప్రతినిధి :** జియ్యమ్మ వలస మండలంలో గల రావాడ రామభద్రపురానికి వెళ్లే రహదారి వద్ద ఉన్న కాజ్‌వే స్థానంలో శాశ్వత వంతెన నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రావాడ వట్టిగెడ్డ రిజర్వాయర్‌కు వరద నీరు వచ్చి చేరడంతో అప్రమత్తమైన అధికారులు నీటిని కిందకు విడిచిపెట్టారు. దీంతో రావాడ రామభద్రపురం సమీపాన గల ప్రధాన రహదారిపై ఉన్న కాజ్‌వే పైనుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. గురువారం సాయంత్రం ఉపాధ్యాయుడు మూటక చక్రపాణి విధులు ముగించుకొని కురుపాం ఇంటికి ద్విచక్ర వాహనంతో వెళ్తుండగా నీటి ఉధృతికి కొట్టుకుపోయారు. వెంటనే స్థానికులు చూసి కొట్టుకుపోతున్న ఉపాధ్యాయుడ్ని కాపాడి, ద్విచక్ర వాహనాన్ని బయటకు తీశారు. రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేస్తే కాజ్‌వే పై నుంచి నడుము లోతు నీరు ప్రహహిస్తుంది. దీంతో కురుపాం రావాడ రామభద్రపురంతో పాటు మరో 30 గిరిజన గ్రామాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. స్పందించి కాజ్‌వే స్థానంలో శాశ్వత వంతెనను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ



**సాలూరు, ప్రజలకుచేరువ ప్రతినిధి :** మహోన్నతుడు మహమ్మద్ ప్రవక్త స్ఫూర్తితో జాలి, దయ, కరుణ కలిగి ఉండాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శుక్రవారం పట్టణంలో ముస్లిములు చేపట్టిన ర్యాలీని మంత్రి సంధ్యారాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు, ప్రవచనాలు, ఆలోచనలు, మానవతా విలువలు, సత్యం, ప్రేమ, శాంతి సూత్రాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చేవనీ, సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతత్వం, మతసహనం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ముసిములు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**కురుపాం :** ఈద్ మిలాద్ ఉన్ నబీ పండగను పురస్కరించుకొని ముస్లిములు కురుపాంలో గల శివన్నపేట జామీయ మసీదు వద్ద శుక్రవారం మత గురువు దిల్ మహమ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన జన్మదినం నాడే పండగను జరుపుకోవడానికి గల ఆవశ్యకత గూర్చి వివరించారు. అనంతరం శివన్నపేట మసీదు నుంచి కురుపాంలో గల రావాడ జంక్షన్ వరకు ముస్లిములు కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.
AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR